ప్రజాశక్తి
ఆదివారం 28 ఏప్రిల్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఆంధ్రా బ్యాంకు కనుమరుగు

- యూనియన్ బ్యాంకులో విలీనం
- నోరుమెదపని వైసిపి, టిడిపి, జనసేన నేతలు

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి పాలనలో రాష్ట్రానికి తీరని ద్రోహం జరుగుతున్నా ప్రధాన రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు నోరెత్తలేదు. రాష్ట్ర ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా వ్యవహరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య మచిలీపట్నంలో స్థాపించిన ఆంధ్రా బ్యాంకును ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా కేంద్రంలో బిజెపి రెండో దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత మరోబ్యాంక్‌లో విలీనం చేసింది. మహారాష్ట్ర ముంబై ప్రాంతానికి చెందిన యూనియన్ బ్యాంకులో విలీనం చేసింది. ఇంత జరిగినా ప్రధాన రాజకీయ పార్టీలు దీనిపై నోరుమెదపలేదు.

మచిలీపట్నం రాబర్ట్‌సన్ పేటలో 1923లో స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య ఆంధ్రాబ్యాంకును స్థాపించారు. పట్టాభి సీతారామయ్య ఖ్యాతి, ఆయన స్థాపించిన ఆంధ్రాబ్యాంకుతోనూ ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఎంతో అనుబంధం ఉంది. రాష్ట్రంలో దీన్ని ఒక చారిత్రక బ్యాంకుగా చెప్పుకుంటారు. 2019లో దీని విలీనాన్ని కేంద్రం ప్రతిపాదించిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలోనే అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఎంపిలు పలువురు ఈ విలీనాన్ని నిలిపివేయాలని కోరుతూ కేంద్రానికి లేఖలు రాశారు. అయినప్పటికి కేంద్రం వాటిని పరిగణలోకి తీసుకోలేదు. 2020లో యూనియన్ బ్యాంకులో విలీనం చేసేనాటికి దేశంలో 2874 బ్రాంచిలతో అది విస్తరించి ఉంది. 3 లక్షల 91 వేల 149 కోట్ల వ్యాపార లావాదేవీలతో, 2 లక్షల 12 వేల 545 కోట్ల డిపాజిట్ల కలిగి ఉంది. విలీనం నాటికి దేశంలోని ప్రముఖ బ్యాంకుల్లో ఒకటిగా ఉంది.

బిజెపితో టిడిపి, జనసేన పొత్తు, వైసిపి తొత్తుతో నోరుమెదపని నేతలు

జాతీయ స్థాయిలో ఎంతో ప్రాభవం పొందిన ఆంధ్రాబ్యాంకు ఏ బ్రాంచిని చూసినా వ్యవస్థాపకుడుగా స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య మదిలో మెదిలేవారు. విలీనంతో ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఆయన జ్ఞాపకాల ఆనవాళ్లు దేశంలో పరిమితమైపోయాయనే ఆవేదన తెలుగు ప్రజల్లో బలంగా ఉంది. బ్యాంకు విలీన సమయంలో (మిగతా 2లో)

నగరాభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు

బాబూరావును గెలిపించండి

- రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నేతల పిలుపు
- అరండల్‌పేట నుంచి డాబాకొట్ల సెంటర్ వరకు రోడ్ షో

మాట్లాడుతున్న మాజీ ఎంపి కెఎల్‌రావు కుమారుడు విజయరావు

ప్రజాశక్తి - విజయవాడ

దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షణ, లౌకిక విలువలు, సమాఖ్య వ్యవస్థను కాపాడుకోవాలంటే ఇండియా వేదిక బలపరచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావును గెలిపించాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. తప్పక గెలిపించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం అరండల్‌పేట (కూర్మయ్య వంతెన సెంటర్) నుంచి సత్యనారాయణపురం శివాజీకేఫ్ సెంటర్, అజిత్ సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్ వరకు రోడ్ షో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు, ఇండియా వేదిక శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అరండల్‌పేట, శివాజీ కేఫ్ సెంటర్, డాబాకొట్ల సెంటర్ తదితర ప్రాంతాల్లో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ప్రముఖ ఇంజినీర్, మాజీ ఎంపి కెఎల్‌రావు కుమారుడు కె.విజయరావు, ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు, మాజీ ఐఎఎస్ అధికారి బండిశ్రీనివాస్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు తాతారావు, (మిగతా 2లో)

సిపిఎంను అందించిన గుడివాడ

- సొంత నియోజకవర్గంలో ఎన్‌టిఆర్ రెండుసార్లు విజయం
- ద్విసభలో కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు

కథనం మధ్య పేజీలో

సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్‌కు చర్యలేవీ?

పట్టని వైసిపి, టిడిపి ప్రజాప్రతినిధులు

సుదీర్ఘకాలంగా పోరాడుతున్న సాధన కమిటీ

...కథనం మధ్య పేజీలో

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు, సిపి రామకృష్ణ

మద్యం, డబ్బు అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా
- అదనపు బృందాల ఏర్పాటుకు చర్యలు
- కలెక్టర్ డిల్లీరావు, సిపి రామకృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ

సాధారణ ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద నిరంతరం నిఘా కొనసాగుతుందని, మద్యం, డబ్బు అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో పోలీస్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ రకాల మద్యం సీజర్లు, చెక్‌పోస్టుల వద్ద నిఘా, ఫ్లయింగ్ స్క్వాడ్స్ కార్యకలాపాలు, బైండోవర్లు, ఉల్లంఘనలపై నమోదు చేసిన కేసులు తదితరాలపై సమీక్షించారు. తొలుత వివిధ శాఖల అధికారులు మద్యం ఉల్లంఘనలు, తీసుకున్న చర్యల వివరాలు తెలియజేశారు. 2024, మార్చి 16 నుంచి ఏప్రిల్ 26 వరకు చూస్తే రూ. 3.13 లక్షల విలువైన 1,052 లీటర్ల కాపుసారాకు సంబంధించి 38 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వివరించారు. అదే విధంగా రూ. 16.88 లక్షల విలువైన గంజాయి రవాణా విషయంలో 29 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్యూటీపైడ్ లిక్కర్‌కు సంబంధించిన ఉల్లంఘనలు, కేసుల నమోదు తదితరాలను కూడా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఎక్కడా అక్రమ మద్యం, డబ్బు, విలువైన వస్తువులు తదితరాల రవాణా అనేది లేకుండా చేసేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో సహా జిల్లాలోని వివిధ చెక్‌పోస్టుల ద్వారా కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని.. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని.. నిఘాను, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచే ఉద్దేశంతో అదనపు బందాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా (మిగతా 2లో)

సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ

నోడల్ అధికారుల సమీక్షలో ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లాలో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయని.. ఇక్కడ సమర్థవంతమైన బందాలు పనిచేస్తున్నాయని, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలుచేసేందుకు సమాచారం, నిఘా ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్ కీలకమని జిల్లా ఎన్నికల పరిశీలకులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆధ్వర్యంలో జరిగిన 16 విభాగాల నోడల్ అధికారుల సమీక్షా సమావేశంలో సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరేందర్ సింగ్ బాలిబీ పోలీస్ అబ్జర్వర్ ప్రీతీందర్ సింగ్‌బీ ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరభ్ శర్మ, మదన్ కుమార్‌తో పాటు సీపీ పీహెచ్‌డీ రామయిజౌష్ణ, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు హాజరయ్యారు. తొలుత కలెక్టర్ డిల్లీరావు జిల్లా ఎన్నికల ప్రణాళికలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సాఫీగా సాగిందని.. తదుపరి ఈవీఎంల ర్యాండమైజేషన్, కమిషనింగ్ తదితర పనులను ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 2024, మార్చి 16 నుంచి ఏప్రిల్ 27 వరకు చూస్తే రూ. 3.33 కోట్ల

నగదు, రూ. 45.82 లక్షల విలువైె మద్యంతో పాటు మొత్తం రూ. 6.79 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు వివరించారు. ఓటర్ హెల్ప్‌లైన్, ఎన్‌జీఎస్‌పీ, కాల్‌సెంటర్, సీ విజిల్ తదితర మార్గాల ద్వారా 1,993 ఫిర్యాదులు రాగా 1,974 ఫిర్యాదుల పరిష్కారం పూర్తయినట్లు వివరించారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకష్ణ.. ఎంసీసీ ఉల్లంఘనలు, సీజర్స్ కేసులు, చెక్‌పోస్టుల వద్ద నిఘా తదితర అంశాలను వివరించారు. జిల్లాకు అదనపు బలగాలు రానున్నాయని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ మంజూ రాజ్‌పాల్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి నేతత్వంలో సమర్థవంతమైన అధికారులు పని చేస్తున్నారని.. ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్ల పరిశీలనకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.

29 నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - విజయవాడ

సత్యనారాయణ పురంలోని చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో ఈనెల 29 నుండి జూన్ 7 వరకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరాలు ప్రతి రోజూ ఉదయం 8 నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో తమ అమూల్యమైన సమయాన్ని ప్రతి విద్యార్థి వేసవి శిక్షణా శిబిరాలకు వెచ్చించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ విజ్ఞాన శిబిరంలో కథలు వినడం, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు చెప్పడం, చిత్ర లేఖనం, పేపర్ ఆర్ట్స్ వంటి సజనాత్మకత కార్యక్రమాలు, జనరల్ నాలెడ్జ్, క్విజ్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాల్లో శిక్షణ, ఆటల పోటీలు, చెస్, క్యారమ్స్ పోటీలు వంటివి నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

మద్యం, డబ్బు అక్రమ రవాణాపై ఉక్కుపాదం

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తనిఖీలను ముమ్మరం చేయాలని.. ప్రధాన మార్గాలతోపాటు డొంక మార్గాలపైనా దష్టిసారించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకష్ణ మాట్లాడుతూ మద్యం దుకాణాలు, డిస్టిలరీలు, డిపోలు, బాట్లింగ్ యూనిట్లు తదితరాలపై నిఘా ఉంటోందని.. ఎక్సైజ్ కంట్రోల్ కేంద్రంగా ఇప్పటికే సీసీటీవీల ఫుటేజీ డేటా విశ్లేషణ జరుగుతోందని.. అయితే మరింత సమర్థవంతంగా, నాణ్యమైన విశ్లేషణకు, త్వరితగతిన చర్యలకు వీలుగా పోలీస్ కంట్రోల్ రూం కేంద్రంగా కూడా ఈ కార్యకలాపాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అక్రమాలు, ఉల్లంఘనలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఎక్కడా రాజీ పడకుండా నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. సమావేశంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రామకష్ణ ప్రసాద్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనాథుడు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ (విజయవాడ) ఆర్‌వీ రామశివ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా బ్యాంకు కనుమరుగు

ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. దీనిపై తొలుత అభ్యంతరం వ్యక్తం చేస్తూ మచిలీపట్నం ఎంపి బాలశౌరి కేంద్రానికి లేఖ రాశారు. కానీ విలీనం తర్వాత నోరుమెదపలేదు. వైసిపిలో అంతర్గత కుమ్ములాటలతో బాలశౌరి జనసేనలో చేరారు. ఈ ఎన్నికల్లో బ్యాంకు విలీనానికి పూనుకున్న బిజెపితో దోస్తీ కట్టారు. టిడిపి, బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థిగా మచిలీపట్నం పార్లమెంట్ నుంచి ఆయన పోటీ చేస్తున్నారు. ప్రచారంలో అధికార వైసిపిగానీ, ప్రతిపక్ష కూటమి అభ్యర్థులుగానీ ఆంధ్రాబ్యాంకు విలీనం గురించి నోరుమెదపడంలేదు. యూనియన్ బ్యాంకు నిధులతో నిర్మించతలపెట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామ్య మెమోరియల్ భవన నిర్మాణానికి మచిలీపట్నం నగరపాలక సంస్థలోని పాలకవర్గం, మాజీ మంత్రి నాని అనుమతులు ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారని బాలశౌరి ఆరోపిస్తున్నారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రాగానే ఈ భవన నిర్మాణానికి మొదటి రోజు అనుమతులు ఇస్తామని చెబుతున్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు గురించి, బ్యాంకు విలీనం గురించి మాట్లాడని నేతలు కేవలం మచిలీపట్నంలో ఒక్క భవన నిర్మాణాన్ని రాజకీయం చేయడం ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఏ మేరకు లబ్ధి చేకూరుస్తుందో చూడాలి.

సదుపాయాల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి శనివారం మైలవరం నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి, జూపూడి, దాములూరు, కొటికలపూడి, మూలపాడు, కేతనకొండ గ్రామాల లోని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజు ఓటర్లకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, వెలుతురు ఉండేలా లైటింగ్, మరుగుదొడ్లు, వేసవి దష్ట్యా షామియానా వంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు .అనంతరం ఇబ్రహీంపట్నంలోని నిమ్రా మెడికల్ కాలేజ్ నందు స్ట్రాంగ్ రూమ్ పరిశీలించారు. నిమ్రా మెడికల్ కాలేజ్ నందు క్రొత్త ఓటర్లుగా నమోదు అయిన విద్యార్థులతో సమావేశమై ఓటు యొక్క ప్రాముఖ్యత, ఓటర్ బాధ్యత, మన ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలి అని అవగాహన కల్పించారు.

రామ్‌మోహన్ మిశ్రాకు స్వాగతం

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రాను శనివారం నోవాటెల్ వద్ద పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన్ను కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీసు కమిషనర్ పీహెచ్డీ రామకష్ణ, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు గుడివాడ పట్టణం జైహింద్ ఫ్యాన్సీ స్టోర్స్ నిర్వాహకుడు దండమూడి సుబ్బారావు గారి కుమారుడు రాఘవేంద్రరావు గారు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు కుమారుడైన పూర్ణసురేష్ ఏ విధమైన పని చేయకుండా స్నేహితులతో కలిసి తిరుగుతుంటాడని, అతనికి నా క్లయింటు పేరు చెప్పినచో ఎట్టి అప్పులు ఇవ్వవదని, అట్లు ఇచ్చిన అప్పులు నా క్లయింటుకు ఏ విధంగాను బైండు చేయవని, నా క్లయింటు నుండి పూర్ణసురేష్‌కు ఏ విధమైన వారసత్వ ఆస్తి వచ్చేది కూడా లేదని హెచ్చరించటమైనది. అదే విషయమై నా క్లయింటు పోలీసు వారికి కూడా ఫిర్యాదు చేయటమైనది.

ఇట్లు
మండవ రాజేష్,
న్యాయవాది, గుడివాడ.
సెల్ : **98490 65276**

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
IA No. 587/2015 in OS No. 79/2007

రామినేని రామారావు .... పిటీషనర్ / వాది
మరియు
రామినేని పెదమాలకొండయ్య అండ్ ఇతరులు
24 మంది .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

పై నెంబరు పిటీషనులో మీలో, 5వ రెస్పాండెంటు అయిన కనపర్తి రాంబాబు, 7వ రెస్పాండొఎటు అయిన ఎం అండ్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ, కంచకచర్ల, 11వ రెస్పాండెంటు అయిన గద్దె ప్రసాద్, 22వ రెస్పాండంఎటు అయిన రామినేని రాజేష్, 23వ రెస్పాండెంట్ అయిన బండారుపల్లి అనసూయ, 24వ రెస్పాండెంటు అయిన బండారుపల్లి క్రాంతికుమార్, 25వ రెస్పాండెంటు అయిన సికాకొల్లి హైమావతి, 26వ రెస్పాండెంటు అయిన సికాకొల్లి సురేంద్ర గార్లు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను పుచ్చుకొనకుండా బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసుకు ఆర్డరు వేసియున్నారు. పై పిటీషన్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం ది. 30-4-2024 వాయిదా వుండివున్నది. వాయిదా రోజు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

యర్రంరెడ్డి బాబురావు,
నందిగామ **అద్వకేటు, నందిగామ,**
ది. 26-4-2024 సెల్ : **94407 61334.**

బాబూరావును గెలిపించండి

రిటైర్డ్ అధ్యాపకులు లక్ష్మణరావు మాట్లాడారు. విజయవాడ అభివృద్ధి చెందాలంటే ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి చిగురుపాటి బాబూరావును గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. పోరాటాల పురిటిగడ్డ అయిన విజయవాడలో జరుగుతున్న ప్రతి పోరాటం వెనుక బాబూరావు కీలకంగా ఉన్నారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ వంద మందికి చొప్పున చెప్పి ఆయన విజయానికి కృషి చేయాలన్నారు. వైసిపి, టిడిపి నేతలు రాజకీయ స్వార్ధంతో రాష్ట్రాల హక్కులు, ప్రజల భవిష్యత్తును హరిస్తున్న కేంద్రంలోని బిజెపిని పొల్లెత్తుమాట అనడంలేదన్నారు. మన రాష్ట్రంలో పొట్లాడుకుంటూ ఢిల్లీలో ప్రధాని మోడీకి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే దేశం నియంతృత్వ పాలనలోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, అవినీతి, సామాజిక అసమానతలు పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఎంతో విజ్ఞతను ప్రదర్శించి ఓట్లు వేయాలన్నారు. రాష్ట్రం విడిపోకుండా ఉండాలని, ఈ రాష్ట్రాన్ని కాపాడాలని సిపిఎం ఎప్పటి నుండో పోరాడుతోందన్నారు. ఈరాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బిజెపి, వైసిపి, టిడిపిలు చూపించే తాయిలాలకు మోసపోయి ఆపార్టీలను గెలిపిస్తే మన భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం చేసిన వారవుతారని హెచ్చరించారు. దేశం కోసం, రాష్ట్రం కోసం, విజయవాడ నగరం కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న వామపక్షాలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విజయవాడ నగరాభివృద్ధికి, శాంతి భద్రతల పరిరక్షణకు ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాజధాని లేని రాష్ట్రంగా చేసిన బిజెపి, టిడిపి, వైసిపిలకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రముఖ న్యాయవాది మతిన్, ప్రముఖ జర్నలిస్టు షఫీ, నాయకులు మస్తాన్, సిపిఐ ఎంఎల్ నాయకులు దివి కుమార్, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై కేశవరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్ శ్రీనివాస్, కోటా కళ్యాణ్, నాయకులు విజయప్రకాష్, టి.ప్రవీణ్, వై.సుబ్బారావు, వెలగా శ్రీనివాసరావు, బి లక్ష్మణరావు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

Before The Honourable Deputy Registrar of Chits at Ongole
(Application for reference of a Dispute)
Dispute No. 72 of 2023
M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd.,
Rep.by its Foreman / Branch Manager, Ongole
... Disputant.
Versus
1. **Edugati Krishna Deepak**
and 4 others ... Opponents.

Notice

To,
Opp-4. **Patteti Ravi Kumar,** S/o **Jaganadha Rao,** Occ: S.G Teacher In R C M Elementry School, Vijayawada, Resident at D.No. 23-24-23, Challapalli Vari Street, Near Maruthi Vyayamasala, Satyanarayana Puram, Vijayawada.
Opp-5. **Vallepu Reddanna,** S/o **Narayana Reddy,** Occ: Line Men In A.P.S.P.D.C.L Ibrahimpatnam, Vijayawada, Resident at D.No.05-21-197/04, 2nd Line,Near Sankar Vilas, Bradi pet, Guntur District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే17-05-2024**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, ఒంగోలు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

ప్రకటన

ఆన 2024 వ సం. ఏప్రిల్ నెల 27 వ తారీకున నా క్లయింటయినటువంటి గుడివాడ వాస్తవ్యరాలు (లేటు) కనకమేడల బాలకృష్ణ గారి శ్రీమతి కనకమేడల సునీత గారి సంజాయిషీపొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్థి నా క్లయింటు కొండపల్లి శ్రీనివాస్ వగైరాల వద్ద ది.18-08-2023వ తేదీన గుడివాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆపీసులో రిజిష్టరు కాబడిన విక్రయదస్తావేజు నెం.9953/2023 రు ద్వారా కొనుగోలు చేసి యున్నారు. సదరు ఆస్థి కొనుగోలు నిమిత్తం నా క్లయింటు టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, విజయవాడ వారి వద్ద ఋణము పొందియున్నారు. ఇట్టిస్థితిలో దిగువ షెడ్యూలాస్థికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు పై కంపెనీ వారికి అందచేయవలెనని వెళ్తుండగా దారిలో సదరు ఆస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లలో ఒకటైన ఒరిజినల్ విక్రయ సేల్ అగ్రిమెంట్ కమ్ జి.పి.ఎ. నెం.2691/2002 ది.22-06-2002 గా గల లింకు దస్తావేజు గల బ్యాగ్ నా క్లయింటు టూ వీలర్ మీద గుడివాడ నుండి విజయవాడ వెళ్ళుచుండగా మార్గమధ్యములో జారి పడిపోయనది. కావునా సదరు డాక్యుమెంటు వేరెవరికైనను దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన అడ్రసుకు స్వయముగా కాని, రిజిష్టరు పోస్ట్ విత్ ఎన్‌నాలెడ్జ్‌మెంట్ ద్వారా కాని అందజేయగలరు. అయితే సదరు డాక్యుమెంటు దొరికిన వారు నా క్లయింట్లు యొక్క హక్కులకు వ్యతిరేకముగా ఉపయోగించిన యెడల నా క్లయింటు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురని ఇందుమూలముగా తెలియజేయటమైనది. మరియూ నా క్లయింటు దిగువ షెడ్యూలు ఆస్థిని టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, విజయవాడ వారికి తనఖా చేసియున్నారు. కనుక పైన తెలిపిన డాక్యుమెంటు ఎవరికైన దొరికిన యెడల ఈ దిగువ అడ్రసుకు ప్రకటన తేదీ నుండి వారం రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింట్సును బైండు చేయజాలవనిన్నీ మరియు ఈ ఆస్థిని నిష్పేచిగా భావింతురని ఇందుమూలముగా తెలియజేయటమైనది. షెడ్యూలు: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గుడివాడ మునిసిపల్ వార్డు నెం. 10 ఏరియాలో చేరిన వలివర్తిపాడు గ్రామములో ని రీ సర్వే నెం.222/9 రు, అసెస్‌మెంట్ నెం.1068008674, డోర్ నెం.10/178ఎ-24 రులో చ.గ. 4202 లు నివేశన స్థలమునకు హద్దులు: 1వ అయిటమ్:- తూర్పు: శ్రీభట్రాజు సాంబశివరావు వగైరాలు, దక్షిణం: శ్రీరామ్ శామ్యూల్ ప్రధాన్ వగైరాలు, పడమర: శ్రీ పాబోలు సత్యనారాయణ వగైరాలు, ఉత్తరం: శ్రీహబిబుల్లా వగైరాలు. యీ హద్దుల మధ్య చ.గ.4202.0 లు లో అనిర్థిష్టపు హక్కు చ.గ. 44.5 లు చ.మీ. 37.20 లు స్థలము మాత్రము మరియూ 2వ అయిటమ్: 1వ అయిటమ్ స్థలములో నిర్మించియున్న సాయి సుధా అపార్ట్‌మెంట్‌లోని ఫోర్త్ ఫ్లోర్ ప్లాట్ నెం.సి (403) రు గల డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు, ఉత్తరం: అట్లూరి శ్రీ దీప్తి గారి ఫ్లాట్ నెం.బి (402) హద్దు. యీ హద్దుల మధ్య చ.అ. 700.0 లు గల ప్లాటు మొత్తము అందుగల యావత్తు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

తేది: 27-04-2024

జి.యన్.వి. పుల్లారావు, B.A.L., B.L.,
అడ్వకేట్, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
43-106-22/డి, పోస్ట్‌మాన్ రామచంద్రయ్య వీధి,
ఇందిరా నాయక్ నగర్, అజిత్ సింగ్ నగర్,
విజయవాడ-520 015. సెల్: 8328626188

సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు : డిఇఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని 2023 - 2024 విద్యా సంవత్సరం ముగిసినందున విద్యా క్యాలెండర్ పక్కాగా అమలు చేసేలా పటిష్టమైన చర్యలలో భాగముగా వేసవి సెలవుల్లో పాఠశాలలు తెరవడానికి వీల్లేదని జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో, 2024-25 విద్యా సంవత్సరం అడ్మిషన్లు పేరిట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏ మైన ఫిర్యాదులు అందితే అట్టి పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలల గుర్తింపు రద్దుతో పాటు కఠిన చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. కావున జిల్లా లోని అన్ని పాఠశాలల యాజమాన్యాల వారు విద్యా క్యాలెండర్‌ను ఖచ్చితంగా అమలుచేయాలని సూచించారు.

టిడిపిలో చేరిన నాయకులు

వెనిగండ్ల ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : నందివాడ మండలానికి చెందిన 30 మంది బీసీ నాయకులు టిడిపిలో చేరారు. మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావుతో కలిసి పార్టీ కండువాలు కప్పి బీసీ నేతలను వెనిగండ్ల రాము టిడిపిలోకి ఆహ్వానించారు. కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చిదరబోయిన సీతయ్య వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని రాము సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ పోలింగ్ లోపు గుడివాడ నియోజకవర్గంలో వైసిపి ఖాళీ అవ్వబోతుందన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివద్ధి మచ్చుకైన కనబడటం లేదన్నారు. నందివాడ మండలానికి చెందిన బిసి నాయకులు వీర్ల సతీష్, కందుల కోటేశ్వరరావు, వీర్ల జితేంద్ర, చిదరబోయిన నటరాజ్, బెజ్జవరపు విష్ణు ప్రసాద్, జుజ్జువరపు వీరస్వామి తదితర పెద్దలు రాము సమక్షంలో టీడీపీ చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దారం నరసింహారావు, లోయ శివాజీ, సింగవరపు రాధాకష్ణ, చాటరగడ్డ రవి, దారం శ్రీను, కొల్లి సుధాకర్ రావు, రావూరి ఏడుకొండలు, మందపాటి నాగరాజు పాల్గొన్నారు.

బౌద్ధ మ్యూజియం సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల లో పలు ప్రదేశాలను సందర్శించిన కేంద్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి ఘంటసాల గ్రామంలోని బౌద్ధ స్తూపాన్ని, బుద్ధుని మ్యూజియంను కేంద్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి నరహరి సింగ్ బంగార్ శనివారం మధ్యాహ్నం సందర్శించారు. బౌద్ధ గురువు దమ్మ దజ బంతేజీ మ్యూజియంలోని బుద్ధుని శిల్ప సంపద గురించి, బౌద్ధ స్తూపం విశిష్టతను గురించి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, ఎస్ఐ ప్రతాప్ రెడ్డి, వీఆర్వోలు గిరి, నాగమల్లేశ్వరరావు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం శ్రీకాకుళం గ్రామంలోని శ్రీకాకుళేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీకష్ణదేవరాయలు విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇవిఎం కమిషనింగ్‌పై అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈవీఎం కమీషనింగ్ శిక్షణ పర్ఫెక్ట్‌గా పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ సెక్టర్ అధికారులకు సూచించారు. ఎన్నికలకు సంబంధించి సెక్టర్ అధికారులకు ఈవీఎం కమీషనింగ్ గురించిన శిక్షణ కార్యక్రమం శనివారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలంటే ఈవీఎం కమిషన్నింగ్ చాలా ప్రాముఖ్యమైనదని అన్నారు. బ్యాలెట్ యూనిట్- వివి ప్యాట్-కంట్రోల్ యూనిట్ ఈ మూడింటిని సరిగా లోటుపాట్లు లేకుండా కనెక్ట్ చేసినట్లయితే పోలింగ్ సజావుగా జరుగుతుందన్నారు. కావున ఈవీఎం కమిషనింగ్ శిక్షణలో చెప్పిన విషయాలు శ్రద్ధగా ఆలకించి, ప్రాక్టికల్ సరిగా నిర్వహించి మీ పరిధిలోని పోలింగ్ అధికారులకు వాటిని తెలియజేయాలని, వారిలో పరిపూర్ణంగా అవగాహన కలిగించాలని కలెక్టర్ సెక్టర్ అధికారులకు సూచించారు. గత

ఎన్నిక అనుభవాలను దష్టిలో ఉంచుకుని ఈవీఎంలు మొరాయించాయి అనే సమస్య ఎక్కడా రాకుండా అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ వో కె చంద్రశేఖర రావు, బందరు, గుడివాడ, పెనమలూరు, పెడన, పామర్రు, అవనిగడ్డ ఆర్వోలు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, పి వెంకటరమణ, శ్రీదేవి, బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు .

వైసిపితోనే సంక్షేమం సాధ్యం : కొడాలి

ప్రచారం నిర్వహిస్తున్న కొడాలి నాని

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 31వ రోజుకు చేరుకుంది మండలంలోని శేరికల్వపూడి, కుచికాయల పూడి,పోలిమెట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామ పొలిమేరలో ఎమ్మెల్యే కొడాలి నానికు వైఎస్ఆర్సీపీ శ్రేణులు.... ప్రజానీకం గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు.... స్థానికులతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివద్ధికిప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన కార్యక్రమాలను వివరిస్తూరాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నానిక్రైస్తవ చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి పథకాలు అందాలంటే జగనన్నను గెలిపించాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన సీఎం జగన్, పేదల ఉన్నతికి మరో చక్కటి మేనిఫెస్టో విడుదల చేశారని కొడాలి నాని అన్నారు. ఎన్నికల ప్రచారంలో గుడ్లవల్లేరు మండల వైసీపీ అధ్యక్షుడు శాయన రవి, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, సీనియర్ వైసీపీ నాయకులు పాలేటి చంటి, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపధ్యక్షుడు జాన్ బెన్నీ లింగం, జిల్లా వ్యవసాయ కమిటీ సలహాదారు పెన్నేరు ప్రభాకర్ రావు, యువజన విభాగ అధ్యక్షుడు గుదేరవి, మహిళా విభాగ అధ్యక్షురాలు మరియు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి చిన్ని పాల్గొన్నారు

వికలాంగ విద్యార్థులకు ఉచిత పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి : వికలాంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష వారు అందజేసే పథకాలను సద్విని యోగం చేసుకోవాలని సమగ్ర శిక్ష కృష్ణా జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కె.రాములు నాయక్ అన్నారు. స్థానిక విద్యా పబ్లిక్ పాఠశాలలో శనివారం సమగ్ర శిక్షా కష్ణా జిల్లా ఆధ్వర్యంలో వికలాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం విజయ పబ్లిక్ పాఠశాలలో శనివారం జరిగింది. ఇందులో భాగంగా క్యాంపు ప్రారంభ కార్యక్రమంలో ఏపిసి. మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంపులు, హెూమ్ బేస్డ్ విద్య, డిజిటల్ విద్య లో భాగంగా ట్యాబ్ ల పంపిణీ, ఉచిత ఉపకరణాల పంపిణీ, వివిధ రకాల అలవెన్సులు, మొదలైనవి రాయితీలు అందిస్తున్నామని తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి -2 పరిశే వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్క వికలాంగ విద్యార్థిని పాఠశాలల్లో అడ్మిషన్ అయ్యే విధంగా కషి చేయాలన్నారు. కావున వారి విద్యాభివద్ధిలో ప్రతీ ఒక్కరూ తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ శిబిరంలో సెక్టొరల్ అధికారి యస్. రాంబాబు, డాక్టర్ డాక్టర్ యం. జయ కుమార్, డాక్టర్ బి. నాగజ్యోతి, డాక్టర్ జి. శైలేంద్ర కుమార్, డాక్టర్ బి. అవినాష్, డాక్టర్ కె. విజయ రావు, డాక్టర్ జె . శ్యామ్ బాబు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

రేపటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక గ్రేడ్ వన్ గ్రంథాలయంలో ఈనెల 29 నుంచి జూన్ 7వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహి స్తున్నట్లు గ్రంథాలయ కార్యదర్శి డి.బాబురావు తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, రైటింగ్ పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామ వాలంటీర్లు రాజీనామా చేశారు. శనివారం మధ్యాహ్నం మంగళాపురం గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్లు బొర్రా ప్రమోద్ కుమార్, పేరం శివనాగరాజు తమ రాజీనామా పత్రాలను చల్లపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్యాంసన్ కు అందచేశారు. గ్రామ వాలంటీర్ల పట్ల కొంతకాలంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలతో కలత చెంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

డివైడర్‌ను ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామం ఉల్లిపాలెం కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పుప్పాల గణేశ్ (33)దుర్మరణం చెందాడు. అతడికి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. శనివారం ఉదయం పోతేపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవరు పుప్పాల గణేష్ మట్టిని తోలుచుండగా డివైడర్‌ను ఢీకొనటంతో తీవ్రంగా గాయపడ్డాడు. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో పోతేపల్లి లో విషాదం అలముకుంది. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పుప్పాల గణేశ్ (ఫైల్)

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బాలశౌరి,బండి

మచిలీపట్నం మండలం పోతేపల్లి కి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పుప్పాల గణేష్ మతి పట్ల ఎంపి వల్లభనేని బాలశౌరి , జనసేన ఇంచార్జి బండి రామక్రిష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించిన వల్లభనేని బాలశౌరి, బండి రామకష్ణ తక్షణ సహాయం కింద వారికి బాలశౌరి లక్ష రూపాయలు, జనసేన పార్టీ తరపున బండి రామకష్ణ 50 వేల రూపాయలు వాళ్ళ పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయిస్తామని అన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-కంకిపాడు : సార్వత్రిక ఎన్నికల నేపత్యంలో కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో కంకిపాడు ఎస్సై సందీప్, సిబ్బంది కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో దావులూరు టోల్గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ నిర్వహించారు.

వైసిపి కండువా కప్పుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-మోపిదేవి : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ఎన్డీఏ కూటమి పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బ తగి లింది. మోపిదేవి మండలంలోని పెద్రప్రోలు పంచా యతీ లో గల కప్తాను పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ మండవ పవన్ కుమార్ శనివారం తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అవనిగడ్డలోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో పవన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పెదప్రోలు పిఎసిఎస్ చైర్మన్ ఆది రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పంచాయతీ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

. **టిడిపిలో చేరిక :** మండల వైసీపీకి భారీ షాక్ తగిలింది. మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంకకు చెందిన వైసీపీ గ్రామ కన్వీనర్ నడకుదుటి ప్రసాద్ వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. వీరికి ఎన్డీఏ కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ జనసేన కండువా కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు, మోపిదేవి మండల జనసేన పార్టీ నాయకులు దుట్టా మోహన్ శివరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
ఆదివారం
28 ఏప్రిల్ 2024

కోడూరులో వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-కోడూరు : అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ ల గెలుపే లక్ష్యంగా కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోడూరులోని మెరక గౌడపాలెం గ్రామంలో శనివారం విస్తతంగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించి, మరలా మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని సింహాద్రి రమేష్ బాబును ఎమ్మెల్యేగా, సింహాద్రి చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ బడే హేమ గంగాధర్, మండల కన్వీనర్ పరిసే మాధవరావు, ముద్దినేని చందర్రావు, వెన్న ప్రసాద్ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలించాలి మండలి వెంకట్రామ్

ప్రజాశక్తి-చల్లపల్లి : కూటమి అభ్యర్థుల విజయం కోసం గాజుగ్లాసు గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలనీ, మూడు పార్టీలు సమన్వయంతో గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చల్లపల్లిలో టీడీపీ నేతలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ, ప్రతీ గ్రామంలోనూ ప్రచారం ప్రారంభించాలనీ, కూటమి అభ్యర్థి విజయానికి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు తెలియచేయాలని కోరారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీనేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, పైడిపాముల కష్ణకుమారి, ముమ్మనేని నాని, రావి చిట్టి, తాతినేని సాయి, షేక్ నబీఘోరి, బీజేపీ అధ్యక్షుడు పిండి రేవతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సిఎంను అందించిన గుడివాడ

- సొంత నియోజకవర్గంలో ఎన్‌టిఆర్ రెండుసార్లు విజయం
- ద్విసభలో కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు


ఎన్‌టి రామరావు

కొడాలి నాని

రావి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - గుడివాడ : తెలుగుదేశం వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు సొంత నియోజకవర్గం గుడివాడ. ఇక్కడ నుండే ఆయన పోటీచేసి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో గుడివాడ ఎంతో పేరు గాంచింది. రాష్ట్ర రాజకీయాల్లో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రప్రథమంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం కూడా బాగానే ఉంది. 1952, 1955 ఎన్నికల్లో గుడివాడ ద్విసభ్య నియోజకవర్గంగా ఉంది. మొట్టమొదటగా 1952లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసిన కాట్రగడ్డ రాజగోపాలరావు, జి.రామారావు గెలుపొందారు. కె.రాజగోపాలరావు స్వతంత్ర అభ్యర్థి ఎ.గోపాలకృష్ణయ్యపై 33,936 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అలాగే జి.రామారావు కాంగ్రెస్ అభ్యర్థి ఎం.రామ్‌దాస్‌పై 43,750 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 1953లో జరిగిన మధ్యంత ఎన్నికల్లో కూడా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా కాట్రగడ్డ రాజగోపాలరావు గెలుపొందారు. 1955లో జగిరిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి.కూర్మయ్య... ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి జి.రామారావుపై 9,566 ఓట్ల తేడాతో, స్వతంత్ర అభ్యర్థి ఎ.వి.సుబ్రహ్మణ్యం... ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కె.రాజగోపాలరావుపై 13,638 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 1962లో (ఎస్‌సి) జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గంజి రామారావు... కాంగ్రెస్ అభ్యర్థి వి.కూర్మయ్యపై 3,525 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 1967లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కస్తూరీదేవి...సిపిఎం అభ్యర్థి పి.వి.సుబ్బారావుపై 9,003 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 1972, 1978ల్లో కాంగ్రెస్ అభ్యర్థి కఠారి సత్యనారాయణ వరుసగా రెండుసార్లు వరుసగా విజయం సాధించారు.

1983లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా

1983లో నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి గుడివాడ నుంచి పోటీ చేశారు. ఈ పోటీలో ఆయన ఘన విజపయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 1985లో కూడా గుడివాడ నుంచే పోటీ చేసి గెలుపొందారు. అనంతరం ఆయన ఈ నియోజకవర్గానికి రాజీనామా చేయడంతో మళ్లీ అదే ఏడాదిలో జరిగిన ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీ నుండి రావి శోభనాద్రి చౌదరి గెలుపొందారు. ఎన్‌టిఆర్ రాష్ట్రంలోని తొమ్మిది నియోజకవర్గాల్లో పోటీచేసి ఎనిమిది చోట్ల విజయం సాధించి రికార్డు సృష్టించారు. 1983లో గుడివాడ, తిరుపతి, 1985లో గుడివాడ, హిందూపూర్, నల్గొండ, 1989లో హిందూపూర్, కల్వకుర్తి, 1994లో హిందూపూర్, టెక్కలిలో పోటీచేశారు. ఆయన ఒక్క కల్వకుర్తిలో మాత్రమే ఓటమిచెందారు. 1985లో మూడు చోట్ల గెలిచిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుంది.

నాలుగుసార్లు గెలిచిన రావి కుటుంబం

గుడివాడలో పేరెన్నికగన్న రావి కుటుంబం ఇక్కడ నాలుగుసార్లు గెలిచింది. రావి శోభనాద్రి చౌదరి రెండుసార్లు, ఆయన పెద్ద కుమారుడు హరగోపాల్ ఒకసారి చెలిచారు. 1999లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నుంచి రావి శోభనాద్రి చౌదరి తనయుడు రావి హరిగోపాల్ సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్తి శేగు వెంకటేశ్వర్లుపై విజయం సాధించారు. ఇదే ఎన్నికలలో ఎన్‌టిఆర్ తనయుడు నందమూరి హరికృష్ణ అన్న టిడిపి తరపున గుడివాడలో పోటీ చేసి పరాజయం పొందారు. అప్పుడు ఎంఎల్‌ఎగా గెలుపొందిన హరిగోపాల్ కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో 2000లో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో ఆయన సోదరుడు వెంకటేశ్వరరావు బరిలో నిలిచి విజయం సాధించారు.

1989లో కఠారి మంత్రిగా.....

గుడివాడలో మరో ప్రముఖుడైన కఠారి సత్యనారాయణ రెండు సార్లు గెలిస్తే, ఆయన కుమారుడు ఈశ్వరకుమార్ ఒకసారి గెలిపారు. ఆయన సుమారు మూడు నెలలపాటు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1994లో జరిగిన ఎన్నికల్లో తిరిగి రావి శోభనాద్రి చౌదరి తెలుగుదేశం పార్టీ నుంచి ఎంఎల్‌ఎగా గెలుపొందారు. ఇదే నియోజకవర్గం నుండి వేముల కూర్మయ్య గుడివాడలో ఒకసారి, తిరువూరులో మరోసారి గెలుపొందారు. గంజి రామారావు గుడివాడలో రెండుసార్లు గెలుపొందగా, ఎ.వి.సుబ్రహ్మణ్యం గుడివాడలో ఒకసారి, కైకలూరులో మరోసారి గెలుపొందారు. గుడివాడకు మొత్తం 18సార్లు ఎన్నికలు జరిగితే టిడిపి ఎనిమిదిసార్లు, కాంగ్రెస్ ఆరుసార్లు, సిపిఐ రెండుసార్లు, వైసిపి రెండుసార్లు విజయం సాధించాయి. 1952లో ద్విసభ నియోజకవర్గంగా ఉన్నప్పుడు రెండుసార్లు సిపిఐ విజయం సాధించింది. 1955లో కూడా ద్విసభ నియోజకవర్గంగా ఉన్నప్పుడు ఒక సీటులో కాంగ్రెస్ అభ్యర్థి, మరోసీటులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు.

బరిలో ముగ్గురు వెంకటేశ్వరరావులు

2009లో తెలుగుదేశం పార్టీ నుంచి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), కాంగ్రెస్ పార్టీ నుంచి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ప్రజారాజ్యం పార్టీ నుంచి రావి వెంకటేశ్వరరావు పోటీ పడ్డారు. వీరిలో టిడిపి అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు రెండోసారి విజయం సాధించారు.

వైసిపి నుండి కొడాలి పోటీ

2014లో కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) టిడిపిని వీడి వైసిపిలో చేరారు. టిడిపి అభ్యర్థి రావి వెంకటేశ్వరరావు, వైసిపి అభ్యర్థి కొడాలి నాని పోటీపడగా, మూడోసారి కొడాలి విజయం సాధించారు. 2019లో జరిగిన ఎన్నికలలో కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వైసిపి తరపున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి, టిడిపి అభ్యర్థి దేవినేని అవినాష్‌పై విజయం సాధించారు. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వంలో మూడేళ్లపాటు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

గుడివాడలో కొడాలి నాని వరుసగా నాలుగు సార్లు విజయం సాధించారు. 2004, 2009లో రెండు సార్లు టిడిపి తరపున ఆయన గెలుపొందారు. అయితే ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా పార్టీ విప్ ప్రకారం తటస్థంగా ఉండకుండా అవిశ్వాసానికి మద్దతు ఇచ్చి అనర్హత వేటుకు గురయ్యారు. 2009లో ఇక్కడ కాంగ్రెస్ తరపున పోటీచేసిన మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు 2014లో టిడిపిలో చేరినా పోటీచేయలేదు. 2009 ఎన్నికల్లో రావి వెంకటేశ్వరరావు ప్రజారాజ్యం పార్టీ తరపున ఎన్నికల బరిలో దిగితే, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పక్షాన దిగారు. వీరిద్దరూ టిడిపిలోకి వచ్చినా 2014లో కొడాలి నాని వైసిపి తరపున గెలుపొందారు. ఆ తర్వాత 2019లో కూడా గెలుపొంది వైసిపి తరపున వరసుగా విజయం సాధించారు.



సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజారిటీ
1952 (ద్విసభ)	కె.రాజగోపాల్	సిపిఐ	ఎ.గోపాల కృష్ణయ్య	ఇండి	33,936
	జి.రామారావు	సిపిఐ	ఎం.రామదాస్	కాంగ్రెస్	43,750
1955 (ద్విసభ)	వి.కూర్మయ్య	కాంగ్రెస్	జి.రామారావు	సిపిఐ	9,566
	ఎ.వి.సుబ్రహ్మణ్యం	ఇండి	కె.రాజగోపాలరావు	సిపిఐ	13,638
1962 (ఎస్‌సి)	జి.రామారావు	సిపిఐ	వి.కూర్మయ్య	కాంగ్రెస్	3,525
1967	ఎం.కస్తూరీదేవి	కాంగ్రెస్	పి.వి.సుబ్బారావు	సిపిఎం	9,003
1969 (ఉఎ)	ఎర్నేని సుబ్రహ్మణ్యం	కాంగ్రెస్	పి.వి.సుబ్బారావు	సిపిఎం	1,292
1972	కె.సత్యనారాయణరావు	కాంగ్రెస్	పి.వి.సుబ్బారావు	సిపిఎం	6,939
1978	కఠారి సత్యనారాయణరావు	కాంగ్రెస్	పి.వి.సుబ్బారావు	సిపిఎం	5,824
1983	ఎన్‌టి.రామారావు	టిడిపి	కె.సత్యనారాయణరావు	కాంగ్రెస్	26,538
1985	ఎన్‌టి.రామారావు	టిడిపి	సూర్యనారాయణబాబు	కాంగ్రెస్	7,597
1985 (ఉఎ)	రావి శోభనాద్రి చౌదరి	టిడిపి	సూర్యనారాయణబాబు	కాంగ్రెస్	21,643
1989	కఠారి ఈశ్వరకుమార్	కాంగ్రెస్	రావి శోభనాద్రి చౌదరి	టిడిపి	510
1994	రావి శోభనాద్రి చౌదరి	టిడిపి	కె.ఈశ్వర కుమార్	కాంగ్రెస్	20,990
1999	రావి హరిగోపాల్	టిడిపి	శేగు వెంకటేశ్వర్లు	కాంగ్రెస్	16,946
2000 (ఉఎ)	రావి వెంకటేశ్వరరావు	టిడిపి	శిష్టా రమేష్	కాంగ్రెస్	31,997
2004	కొడాలి వెంకటేశ్వరరావు (నాని)	టిడిపి	కె.ఈశ్వర కుమార్	కాంగ్రెస్	8,862
2009	కొడాలి వెంకటేశ్వరరావు (నాని)	టిడిపి	పి.వెంకటేశ్వరరావు	కాంగ్రెస్	17,630
2014	కొడాలి వెంకటేశ్వరరావు (నాని)	వైసిపి	రావి వెంకటేశ్వరరావు	టిడిపి	11,537
2019	కొడాలి వెంకటేశ్వరరావు (నాని)	వైసిపి	దేవినేని అవినాష్	టిడిపి	18,969

వెనిగండ్ల రాము ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ 15వ వార్డులో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టో అమలు అయితే ప్రజలకు కలిగే ప్రయోజనాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. వార్డులోని పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ జగన్ మాట తప్పాడు, మడమ తిప్పాడు, హామీలు ఎగ్గొట్టాడు, టిడ్కో ఫ్లాట్ల రుణాలు రద్దు చేస్తాం అని ప్రగల్బాలు పలికారు గానీ మ్యానిఫెస్టోలో ఆ ఊసే లేదన్నారు. సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, 15 వార్డు టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, వేసపోగు సుందరయ్య, బలసాని కోటయ్య, అద్దంకి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

అవనిగడ్డలో జానీ మాస్టర్ ప్రచారం

షాపు యజమానులను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న జానీ మాస్టర్

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసీపీ నాయకుల చీఫ్ ట్రిక్స్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ సూచించారు. శనివారం అమరగడ్డకు విచ్చేసిన ఆయన జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించారని, ఐదేళ్లుగా రోడ్డు బాగు చేయలేదని జనసేన టిడిపి బిజెపి కూటమిని గెలిపిస్తే అభివద్ధి సాధ్యమవుతుం దన్నారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిలోని దుకాణదారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అవనిగడ్డలో జానీ మాస్టర్ టీ క్యాంపియన్ నిర్వహించారు. కాగా తొలుత జానీ మాస్టర్ జనసేన పార్టీ అభ్యర్థి గా మండలి బుద్ధ ప్రసాద్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మట్టి వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, మండలి వెంకట్రాం, పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేశా... మరోసారి ఆశీర్వదించండి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజలకు మేలు చేశానని మరోసారి ఓట్లు వేసి ఆశీర్వదించాలని వైఎస్ఆర్సిపి అభ్యర్థి వల్లభనేని వంశీ కోరారు. మండలంలోని సూరంపల్లి గ్రామంలో శనివారం రాత్రి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ ప్రచారం నిర్వహించారు. స్థానిక యూకో బ్యాంకు, పంచాయతీ కార్యాలయం, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, యాదవుల బజారు ప్రాంతాల్లో వంశీ ప్రచారం చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, రాష్ట్ర కార్యదర్శి కొలుసు మోహన్ యాదవ్, గ్రామ కన్వీనర్ కందిమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డప్పులు, మేళతాళాలతో ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, పీఏసీఎస్ చైర్మన్ తుల్లిమిల్లి ఏడుకొండలు, యూత్ విభాగం అధ్యక్షుడు ప్రత్తిపాటి రాజా, పార్టీ సీనియర్ నాయకులు బండి శివరామయ్య, పార్టీ నాయకులు పామర్తి మాధవరావు, పొలిమెట్ల జయరాజు, తోట నవీన్, రాయల మహేంద్ర పాల్గొన్నారు.

సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్‌కు చర్యలేవీ...?

- పట్టని వైసిపి, టిడిపి ప్రజాప్రతినిధులు
- సుదీర్ఘకాలంగా పోరాడుతున్న సాధన కమిటీ

ప్రజాశక్తి - డెస్క్

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైవోవర్‌పై ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు నరకాన్ని చవిచూస్తున్నారు. అధిక రద్దీ కారణంగా సమయానికి పనులు, ఉద్యోగాలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. ట్రాఫిక్ అధికంగా ఉంటుండడంతో ఎండలో ఎక్కువ సేపు వేచి ఉండలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ మరింత రద్దీగా ఉంటోంది. ఎండలో అరగంట సేపు ట్రాఫిక్ నిలిచిపోతే వాహనదారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కూడా సరైన సమయానికి గమ్యానికి చేరలేకపోతున్నారు. నగరంలోకి రావాలంటేనే ఒక ఊరు వెళ్లినట్లుగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు.

మరోవైపు రద్దీ కారణంగా తరచూ ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాతపడుతున్నారు. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. విచిత్రమేమిటంటే దగ్గరిమార్గంలో రైల్వేట్రాక్ దాటి నడిచి వెళుతున్న పాదచారులపై ఆ శాఖ అధికారులు జరిమానాలు విధించడం. ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో వెనక్కితగ్గినా ప్రజలను ట్రాఫిక్ కష్టాలు మాత్రం వెన్నాడుతున్నాయి.

గతంలో అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతం నగరానికి దూరంగా ఉండేది. నగర విస్తరణ, జనాభా పెరుగుదల నేపథ్యంలో ఆ ప్రాంతం నగరంలో అంతర్భాగమైంది. దీంతో ఫ్లైవోవర్‌పై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయింది. ఎప్పుడో 25 ఏళ్ల క్రితం విజయవాడ నగర పాలక సంస్థలో కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన ఫ్లైవోవరే ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతోంది. కానీ పెరిగిన ట్రాఫిక్ రద్దీ, జనాభాకు అనుగుణంగా ఆ తర్వాత అధికారం లోకి వచ్చిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు మరో ఫ్లైవోవర్‌ను నిర్మించలేకపోయాయి. కనీసం అందుకు ప్రతిపాదన కూడా చేయలేని దుస్థితిలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు ఉండిపోయారు. గతంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధిగా ఉన్న బొండా ఉమా, ప్రస్తుతం అధికారం చెలాయిస్తున్న ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నగర విస్తరణకుతోడు అజిత్‌సిం గ్‌నగర్, పాయకాపురం, కండ్రిక, వాంబేకాలనీ ప్రాంతాల్లో లక్షలాది మంది నివసిస్తున్నారు. సింగ్‌నగర్ రైల్వేట్రాక్‌కు ఉత్తరం వైపు లక్షా 80 వేల మందికిపైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్రాంతం అది. ఈ ప్రాంతంతోపాటు పరిసర గ్రామాల నుండి, నూజివీడు రోడ్డు మీదుగా దూర ప్రాంతాలైన నూజివీడు, విస్సన్నపేట తదితర ప్రాంతాల నుండి కూడా విపరీతంగా పెరిగిన వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమైంది. ఈనేపథ్యంలో కమ్యూనిస్టుల హయాంలో నిర్మించిన ఫ్లైవోవర్ సామర్థ్యం సరిపోవడంలేదు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సింగ్‌నగర్ వద్ద రైల్వే ట్రాక్‌పై రెండో ఫ్లై ఓవర్ నిర్మాణం, వాంబే కాలనీ వద్ద రైల్వే ట్రాక్ కింద 10 మీటర్ల వెడల్పుగల సబ్ వే నిర్మాణం చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వీటి నిర్మాణానికి ప్రజలు సాధన కమిటీగా ఏర్పడి పోరాడుతున్నారు. ఈ కమిటీలో పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన సింగ్‌నగర్‌లో కార్పొరేటర్‌గా ఉన్న సమయంలోనే సింగ్‌నగర్ మొదటి ఫ్లైవోవర్ నిర్మాణం జరిగింది. ఈనేపథ్యంలో రెండోదాని కోసం సాధన కమిటీ ఆధ్వర్యాన ఎన్నోసార్లు ఆదోళనలు నిర్వహించారు. నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సుదీర్ఘకాలంగా పట్టువదలకుండా పోరాడుతున్నారు. అంతేగాక రెండో ఫ్లైఓవర్, వాంబే కాలనీ వద్ద ఆర్‌యుబిల ఆవశ్యకతను సాధన కమిటీ ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తోపాటు రోడ్లు భవనాల శాఖ ఛీఫ్ ఇంజనీర్‌కు, ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి గతంలోనే అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించారు. అంతేగాక రైల్వే శాఖామంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డు చైర్మన్, రైల్వే జోనల్ మేనేజర్, విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్లకు కూడా వినతిపత్రాలు అందజేశారు. ఫ్లైఓవర్ సాధన కమిటీ అందజేసిన వినతిపత్రం ఆధారంగా రైల్వే అధికారులు స్థల పరిశీలన చేశారు. "వాంబే కాలనీ వద్ద నాలుగు మీటర్ల వెడల్పు గల సబ్ వే నిర్మిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం నుండి, మున్సిపల్ కార్పొరేషన్ నుండి ప్రతిపాదన వస్తే రెండో ఫ్లైఓవర్ నిర్మించే అంశాన్ని పరిశీలిస్తాం" అని రైల్వేశాఖ సమాధానమిచ్చినట్లు వార్తలొచ్చాయి. అయితే వాంబే కాలనీ వద్ద 4 మీటర్ల సబ్ వే (ఆర్‌యుబి) చాలదని, కనీసం 10 మీటరు ఉండాలని సాధన కమిటీ రైల్వే అధికారుల దృష్టికి తీసుకొచ్చింది. అంతేగాక రెండో ఫ్లైవోవర్, వాంబేకాలనీ వద్ద 10 మీటర్ల సబ్ వే (ఆర్‌యుబి) నిర్మాణానికి రైల్వే అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపేలా చర్యలు చేపట్టాలని సాధన కమిటీ కోరుతోంది.

మీడియా సమావేశంలో సాధన కమిటీ నేతలు (ఫైల్)

బిజెపిని ఓడిద్దాం... దేశాన్ని కాపాడుకుందాం

- ప్రజానాట్యమండలి కళాకారుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : ఓ మోడీ గారు.. మీరు గద్దెనెక్కారు.. ఆదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్నారు.. దేశంలో పేదరికం పెంచేస్తున్నారు.. మీకు ఓటు వేసిన పాపానికి అనుభవిస్తున్న బాధలు చాలు.. ఈ ఎన్నికల తర్వాత నిన్ను ఇంటికి పంపిస్తాము చూడు.. అంటూ ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.. ఈసారి బటన్ నొక్కి మోదీకి, బిజెపిని బలపరుస్తున్న పార్టీలకు గుణపాఠం చెబుతామని మహిళలు రియాక్ట్ అయ్యారు. ఇండియా వేదిక, సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ప్రజానాట్యమండలి కళాకారులు శనివారం విజయవాడ రూరల్ మండలం గూడవల్లి, ఎనికెపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు గ్రామాల్లో పాటలు వీధి నాటికల ద్వారా విస్తత ప్రచారం నిర్వహించిన సమయంలో పై విధంగా మహిళలు, వద్దులు స్పందించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎస్.కె ఖాసిం మాట్లాడుతూ.. మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం-దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా వామపక్ష, లౌకిక శక్తులు కషి చేస్తున్నాయన్నారు.ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కొండ బాబు సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

పేదలకు అండగా వైసిపి మేనిఫెస్టో

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: చెప్పిందే చేస్తాం చేసేదే చెబుతాం అనే నినాదంతో వైసిపి మేనిఫెస్టో ఒక కురాన్, ఒక బైబిల్, ఒక భగవద్గీత లాంటిదని స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మానిఫెస్టో ఆధారంగా 2019లో ఎలా నవరత్నాల పథకాలు ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు అగ్రవర్ణ పేదలకు అండగా నిలిచారో 2024లో కూడా అన్ని వర్గాలకు పేదలకు మహిళలకు పెద్దపీట వేస్తూ సంచలన మేనిఫెస్టోను రిలీజ్ చేశారని అన్నారు.

వేడుకల్లో పాల్గొన్న కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు

శ్రీవాహిని కళాశాలలో వేడుకలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని ఇంజనీ రింగ్ కళాశాలలో రెండు రోజుల ఇఇఎస్ఎ -2కె 24 (టెక్నికల్ ఫెస్ట్), నాల్గో సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఈఈఈ విభాగం శనివారం ఘనంగా నిర్వహించారు. టెక్నికల్ ఫెస్ట్‌లో ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుచుకున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరెస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు, ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు, ఈఈఈ విభాగా ధిపతి కుతాడి కిరణ్ కుమార్, ఈఈఈ సిబ్బంది పాల్గొ న్నారు.

నిమ్మరసం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గోల్డ్ షాప్ సెంటర్‌లో శ్రీ శ్రీ వేంకట సాయి జ్యూయలరిస్‌లో శనివారం నిమ్మరసం పంపిణీ చేశారు. పలన్నాడు జిల్లా అమరావతి చెందిన ప్రముఖ వ్యాపారి వంగేటి శివరామ కోటేశ్వరరావు, రాజ్యలక్ష్మి వివాహ మహోత్సవ సందర్భంగా నిమ్మరసం ప్రొఫెషనల్ ఎక్సైజ్ సిఐ ఎస్ మణి కంఠ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ఎక్సైజ్ ఎస్ఐ సునీల్ కుమార్, సిబ్బంది, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వాసా నాగమణి, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం చైర్మన్ తుమ్మేపల్లి చిన్న, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చైర్మన్ డోకుపర్తి సురేష్, వరగాని రాజశేఖర్ తదితరలు పాల్గొన్నారు.

29 నుండి వేసవి విజ్ఞాన శిబిరం

విజయవాడ, కంచికచర్ల : బందరు రోడ్డులోని రాఘవయ్య పార్కు వద్ద గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఈనెల 29 నుండి జూన్ 7వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి కె.రమాదేవి తెలిపారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో ఈ నెల 29వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి అల్లూరి రామచంద్రుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో పుస్తక పఠనం, కథ చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్ (క్రాఫ్ట్), డ్రామా, స్పోకెన్ ఇంగ్లీష్, కవితలు, సులువుగా గణితం నేర్పిండం, సంగీతం, డాన్స్, భగవద్గీత శ్లో కాలు, చదరంగం, క్యారమ్స్, యోగా మొదలైనన వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విస్తృతంగా ప్రచారాలు

ఇండియా వేదిక అభ్యర్థి బొర్రా కిరణ్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఎన్టీఆర్ జిల్లా, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం, రెడ్డిగూడెం మండలంలో ఇండియా వేదిక అభ్యర్థి బొర్రా కిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజ నేయులుతో కలిసి పాతనాగులూరు, నాగులూరు, తాడిగూడెం, వెలగలగూడెం, శాయన్నపాలెం, బూరుగ గూడెం, రంగాపురం, రెడ్డిగూడెం, అన్నేరావుపేట, సీతారాం పురం, మద్దులపర్వ, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెం మెయిన్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో బొర్రా కిరణ్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవసరం ఎంతైనా ఉందని, కనుక హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఈ దేశంలో రైతాంగ, పేద ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలు సంతోషంగా ఉండాలంటే ఇండియా వేదిక అధికారంలోకి రావాలన్నారు. ఈ దేశంలో రైతాంగం, కూలీలు, కార్మికులు సంఘటితంగా ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు కృష్ణారెడ్డి, ఎం.మాదవరెడ్డి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : జి.కొండూరు మండలంలోని వెంకటాపురం, చెవుటూరు, గుర్రాజ్పాలెం గ్రామాల్లో శనివారం వైసిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ సిఎం జగన్ అందజేసిన సంక్షేమ పథకాలు వివరించారు. ఆ పథకాలన్నీ కొన సాగాలంటే మరల జగన్‌ను సిఎం చేయాలని కోరారు.

అభివృద్ధిని చూసి అండగా నిలవండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలో చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు గమనించాలని శాసనసభ్యులు, వైసిపి అభ్యర్థి సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 8వ వార్డు తొర్రగుంటపాలెంలో శనివారం వైసిపి జగ్గయ్యపేట అభ్యర్థి సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్తూ రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మరొకసారి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోని తొర్రగుంటపాలెం నేడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. తొర్రగుంటపాలెంలో అంతర్గత సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైన్లు, ఎంతో విలువైన ఇంటి స్థలాలు అందివ్వడం వంటి తదితర మౌలిక సదుపాయాలు కల్పించి అభివద్ధి పథంలో నడిపించామన్నారు. రానున్న ఎన్నికల్లో మరొకసారి అవకాశం ఇస్తే జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రగుంటపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కంచికచర్లలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - కంచికచర్ల : రెండోసారి కూడా వైసిపి ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు అన్నారు. శనివారం కంచికచర్ల పట్టణంలో అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమం అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ డాక్టర్ జగన్మోహన్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ జగనన్న పాలనలో దళితులు ఆత్మగౌరవంతో తిరుగుతున్నారని అన్నారు. ముందుగా సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్‌తో కలిసి చెవిటికల్లు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

42వ డివిజన్‌లో ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 42వ డివిజన్‌లోని పాత హౌసింగ్‌బోర్డ్ ఓల్డ్ ఎంఐజి కాలనీ ప్రాంతంలో శనివారం ఉదయం గడపగడపకి ఆసిఫ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ ప్రజలను టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న అభివద్ధి సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాల వెన్నుముకలో వణుకు వస్తుందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న స్థానికుడనైన తనకు ఒక్కసారి అవకాశం కల్పించి గెలిపించాలని కోరారు.

మైలవరంలో వైసిపి అభ్యర్థి ప్రచారం

రెడ్డిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఇండియా వేదిక అభ్యర్థి

వైసిపి మేనిఫెస్టోతో ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక మండలంలో ముఖ్యమంత్రి విడుదల చేసిన వైసిపి మేనిఫెస్టో ప్రజలందరికీ తెలియజేయాలని సంకల్పంతో వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షులు నెక్కళపు వెంకట ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్తూ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి పిల్లి రాజేష్ ఎంపిటిసి గెద్దల మల్లయ్య తిరువూరు ఎఎంసి డైరెక్టర్ రెడ్డి శేషగిరి పాల్గొన్నారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని జయంతిపురం గ్రామంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం రాత్రి గ్రామంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్, వారి సోదరులు శ్రీరాం బద్రినారాయణ రావు కుమారుడు శ్రీరాం సంజయ్ కృష్ణ పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. తాతయ్య మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, 20 వేల లీటర్స్ ట్యాంక్ నిర్మాణం, అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం, ఎంపీపీ స్కూల్ కి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, సీఎం రిలీఫ్ ఫండ్స్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు.

సిపిఎం సభ్యుని సతీమణి మృతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, మునకుళ్ల గ్రామ సిపిఎం శాఖ సీనియర్ సభ్యులు శెట్టిపల్లి శివారెడ్డి సతీమణి భారతి (60) మృతి చెందారు. కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు విజయవాడలోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు గుళ్ళపల్లి వెంకటరత్నం, సిపిఎం తిరువూరు మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, నాయకులు తాళ్లూరి ఉద్దండు, రాజవారపు వెంకటేశ్వ రరావు, ఇసుకల వెంకట్ తదితరులు మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి శివారెడ్డికి ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి శనివారం మైలవరం నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి, జూపూడి, దాములూరు, కొటికలపూడి, మూలపాడు, కేతనకొండ గ్రామాల లోని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజు ఓటర్లకు కల్పించవలసిన సదుపాయాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేం ద్రాల్లో త్రాగునీరు, వెలు తురు ఉండేలా లైటింగ్, మరుగుదొడ్లు, వేసవి దష్ట్యా షామి యానా వంటి సదు పాయా లు ఉండేలా చూడాల న్నారు. అనం తరం ఇబ్రహీం పట్నం లోని నిమ్రా మెడికల్ కాలేజ్‌లో స్ట్రాంగ్ రూమ్ పరిశీలిం చారు. నిమ్రా మెడికల్ కాలేజ్ నందు క్రొత్త ఓటర్లుగా నమోదు అయిన విద్యార్థులతో సమావేశమై ఓటు యొక్క ప్రాముఖ్యత, ఓటర్ బాధ్యత, ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గుంటుపల్లి వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ముకుమ్మడిగా ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం గుంటుపల్లి గ్రామ వాలంటీర్లు రాజీనామాలు అందజేశారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - మైలవరం : ప్రజలు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని శనివారం స్థానిక తారకరామా నగర్‌లో మైలవరం ఎసిపి మురళీమోహన్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని ఈ కార్యక్రమంలో సిఐ కిషోర్ బాబు, ఎస్సై హరిప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవుని చెరువులో ఎన్నికల కవాతునిర్వహిస్తున్న పోలీసులు

టిడిపి కార్యకర్త కుటుంబానికి శ్రీరాం పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఇటీవల పట్టణంలోని తొర్రగుంటపాలెంకు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త సుంకర వెంకటేశ్వరచారి (బాబు) భార్య ప్రమాదవశాత్తు మృతిచెందారు. శనివారం వెంకటాచారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరామర్శించారు. మృతురాలు అవయవదానం చేయడంపైన స్పందిస్తూ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కుటుంబాన్ని అందరూ కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందన్నారు.

ఎన్‌డిఎ ఛార్జిషీట్ బుక్ విడుదల

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని నెట్టెం శ్రీ రఘురాం స్వగృహంలో శనివారం ఎన్డీయే ఛార్జిషీట్ బుక్‌ని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అన్నెపగా ప్రపుల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన తర్వాత జగన్ 2024 ఎన్నికలలో 'మరొక్క ఛాన్స్' అనే మాట వింటుంటే ప్రజల వెన్నులో వణుకు పుడుతోదన్నారు.

వృద్ధాశ్రమానికి సాయం

ప్రజాశక్తి - చల్లపల్లి : అవనిగడ్డ అగ్నిమాపక శాఖ అధికారి పివిఎస్‌వి ప్రసాద్ దంపతులు స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వృద్ధాశ్రమానికి తమ వంతు సాయం అందజేశారు. శనివారం తమ మనుమరాలు ప్రయుక్త ఆరో పుట్టినరోజు పురస్కరించుకొని ఆశ్రమాన్ని సందర్శించి. ఆశ్రమంలోని వృద్ధుల కోసం 26కిలోల బియ్యం, మజ్జిగ పాకెట్లు, పండ్లను ఆశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహనరావుకు అందచేశారు.

నామినేషన్ అభ్యంతరాలపై వాదోపవాదాలు

ప్రజాశక్తి - గుడివాడ : మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ అభ్యంతరాలపై ఆధారాలు చూపాలంటూ గుడివాడ ఆర్వో నోటీసులపై స్పందించిన టిడిపి నేతలు మున్సిపల్ కమిషనర్ ధ్రువీకరించిన పత్రాన్ని ఆర్వోకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత తులసి బాబులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ సాక్షాత్తు గుడివాడ మున్సిపల్ కమిషనర్ ధ్రువీకరించిన పత్రాన్ని ఆర్వోకు అందజేసినా కొడాలి నాని నామినేషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని తోసిపుచ్చారన్నారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో, ఆధారాలు చూపాలని తమకు నోటీసులు ఇచ్చారని, శుక్రవారం స్క్రూటినీలో ఆర్వోకు ఇచ్చిన ఆధారాలనే నేడు తిరిగి అందజేశామన్నారు. కేవలం ఎమ్మెల్యే కొడాలి నాని ప్రలోభాలకు లొంగి, తమ అభ్యంతరాలను ఆర్వో పరిగణనలోకి తీసుకోలేదన్నారు. తమలాంటి వారినే బెదిరిస్తున్న అధికారులు, ఇక సామాన్య ప్రజల విషయంలో ఎలా ఉంటారో అర్థం చేసుకో వచ్చన్నారు. గుడివాడలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటూ ఎన్నికల సంఘ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

దేవదాయ శాఖ సీల్డ్ టెండర్లకు దరఖాస్తు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ ఆలయ ప్రాంగణంలో ఈనెల 29వ తేదీ పడి తరం, మహా నైవేద్యం లడ్డు తయారీ, అన్న ప్రసాద సరుకుల సరఫరా హక్కుకు సీల్ టెండర్ కొరకు దరఖాస్తు చేసుకుని వచ్చునని ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధనలు కనుగుణంగా ఉదయం 11:30 నిమిషాలకు జరిగే సీల్డ్ టెండర్ కార్యక్రమంలో ఆసక్తి గలవారు పాల్గొనవచ్చునని పిఓ సీతారామయ్యకోరారు.నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో ని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయానికి చెందిన ఎ.12.60 సెంట్లు, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి చెందిన ఎ.14.22 సెంట్లు, సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి చెందిన ఎ.14.13 సెంట్ల భూములకు మే నెల మూడో వతేదీన బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బి గంగాధర్ తెలిపారు. చెరువు కొమ్ము పాలెం గ్రామ శివారులోని ఆయా దేవాలయాల భూములకు చెరు కొమ్ముపాలెంలోని పంచాయతీ సత్రంలో ఉదయం జరిగే కౌలు భూముల బహిరంగ వేలంలో ఆసక్తి గల రైతులు పాల్గొనవచ్చని ఆలయ ఇఒ గంగాధర్ తెలిపారు. రాఘవాపురం గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మే నెల5 తేదీన ఆలయ ప్రాంగణంలో భూముల కౌలు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ బి.గంగాధర్ తెలిపారు.

మళ్లీ మభ్యపెట్టే మేనిఫెస్టోలు: సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - కంకిపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని స్థాపించిన వైసిపి ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాలు రాష్ట్ర దళితులను వంచించిందని షెడ్యూల్ కులాలకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిందని ఇండియా వేదిక బలపర్చిన పెనమలూరు కాంగ్రెస్ అభ్యర్థి వెలిశెల సుబ్రహ్మణ్యం అన్నారు. ఎన్నికల్లో వైసిపి మేనిఫెస్టోను ప్రకటించిన జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకమైన పథకాలు ప్రకటించకపోవడం గమనార్హమన్నారు. గతంలో ఈ సామాజిక వర్గాలకు కోసం వారి అభివృద్ధి కోసం సహకార కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి యూనిట్ల రూపంలో ఎంతో కొంత అభివృద్ధి చెందాయన్నారు. 2019 వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ మూడు భాగాలుగా మాల, మాదిగ, రెల్లిగా విభజించి వారికి కనీస నిధులు కూడా కేటాయించలేదు... నా దళితులు నా ఎస్సి అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ పర్చేసింగ్ స్కీం ద్వారా ఈ రాష్ట్రంలోని దళితులకు పంచాల్సిన భూములను వారి దగ్గర నుంచి అన్యాయంగా గుంజుకున్నారన్నారు. ఈ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల శంఖారావంలో మెజారిటీగా ఉన్న దళితులందరూ ఈ అంశాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలన్నీ ఇండియా వేదిక తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రామంలో చైతన్యవంతులైన యువకులు కూడా ఈ అంశాలు ప్రజల దగ్గరకు తీసుకువెళ్లాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే దేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో షర్మిల రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వంచే రద్దు చేయబడిన దళిత సంక్షేమ పథకాలన్నిటిని పునరుద్ధరించి... కేవలం దళితులకే కాకుండా అన్ని వర్గాల ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి పెనమలూరు సుబ్రహ్మణ్యం

మా అభ్యర్థులను గెలిపించండి...

మండలిని గెలిపించండి : జానీ మాస్టర్

ప్రజాశక్తి - మోపిదేవి : ప్రభుత్వం మారితేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని జనసేన పార్టీ స్టార్ కాంపైనర్, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల ప్రచార నిమిత్తం జానీ మాస్టర్ వచ్చారు. శనివారం మోపిదేవిలోని ఒక ప్రైవేటు హోటల్లో జానీ మాస్టర్ మాట్లాడుతూ, రాష్ట్రానికి మంచి జరగాలని ఉద్దేశంతో పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా ప్రచారానికి వచ్చినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ గెలిస్తే రాష్ట్ర ప్రజలే కాకుండా వేరే ప్రాంతాలలోని ప్రజలు బాగుంటారన్నారు. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న మండలి బుద్ద ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి లకు ప్రతి ఒక్కరు తమకు గల రెండు ఓట్లను గాజు గ్లాసు గుర్తుపై వేసి గెలిపించవలసినదిగా ప్రజలను కోరారు. ప్రచారానికి బయలుదేరిన జానీ మాస్టర్‌ను హోటల్ నిర్వాహకులు రాజులపాటి ప్రసాద్‌తో పాటు జనసైనికులు సత్కరించారు. **కోడూరు :** ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బూటకపు మేనిఫెస్టోతో మరొకసారి ఆంధ్ర ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యాడని అందరికీ ఆమోదయోగ్యమైన జనారంజకమైన మేనిఫెస్టోను ఇప్పటికే టిడిపి, జనసేన బిజెపి కూటమి ప్రకటించిందని మండలి బుద్ధ ప్రసాద్ కోడలు మండలి వెంకట్రావ్ సతీమణి సాయి సుప్రియ అన్నారు. ఈ మేరకు శనివారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కోడూరు మండలం చిన్న గుడ మోటు, నక్కవానిదారి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని గాదెవారిగూడెంలో శనివారం రాత్రి ఎన్డీఏ పార్టీకి చెందిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో వివరాలను ఓటర్లకు తెలిపారు. ఆ గ్రామ సర్పంచ్ చెన్న శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ నాయకులు చింతలపాటి వెంకటకృష్ణ, టిడిపి నాయకులు కలిసి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు ఓటర్లతో మాట్లాడుతూ రేపటి ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమిని గెలిపించాలని కోరారు.

కూటమి గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ వసంత శిరీష ప్రచారంలో భాగంగా శనివారం పశ్చిమ ఇబ్రహీంపట్నం లో ముస్లిం మహిళలు ఘన స్వాగతం పలికారు. అయితే తమ వార్డులోకి స్థానిక వార్డు కౌన్సిలర్ భర్త, టిడిపి నాయకులు రావి ఫణిని రావద్దంటూ కొందరు ముస్లిం సోదరులు అడ్డుకోవడంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక ముస్లింలు, మహిళలను సైతం రావి ఫణి తోసుకొని వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. ముస్లింలు గట్టిగా ప్రతిఘటించడంతో ఫణి వెనుతిరిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింప చేశారు.

కొండపల్లి అడవి క్వారీలో ప్రచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో యువనేత వసంత ధీమంత్ సాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులను కలిసి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని మరోసారి వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌ను ఎమ్మెల్యేగా, విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)లను గెలిపించాలని కోరారు.

సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : గడిచిన ఐదేళ్లలో అవినీతి పాలన సాగించిన వైసిపి ప్రజలు ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాలని టిడిపి కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. శనివారం నందిగామ పట్టణంలో ఎనిమిదో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని మండిపడ్డారు.

విజయవాడలో ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారం

నందిగామలో దోసెలు వేస్తూ సౌమ్య ప్రచారం

కాంగ్రెస్ విజయవాడ ఎంపి అభ్యర్థి వల్లూరు భార్గవ్, సిపిఐ అభ్యర్థి కోటేశ్వరరావు ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా రావటం ద్వారా పరిశ్రమలు వస్తాయని, తద్వారా రాష్ట్రంలో చదువుకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి సమాజంలో గౌరవప్రదంగా జీవించటానికి అవకాశం ఏర్పడుతుందని ఇండియా వేదిక తరపున విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వల్లూరు భార్గవ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావుతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భార్గవ్ మాట్లాడుతూ ఎవరికి ఓటు వేయాలనే విషయంపై చర్చ జరగాలన్నారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. విజయవాడ పార్లమెంటు అభ్యర్థినైన తనకు 'హస్తం' గుర్తుపై, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావుకు 'కంకి కొడవలి' గుర్తు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ అధికారంలో వస్తే సామాన్యులు జీవించలేని గడ్డుపరిస్థితులు దాపురిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలు, దళితులకు రక్షణ కరువవుతుందన్నారు. ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు.

అన్నివర్గాలకు మేలుచేసేలా వైసిపి మేనిఫెస్టో

రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్

ప్రజాశక్తి - భవానీపురం : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడేలా వైసిపి ఎన్నికల మేనిఫెస్టో ఉందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ ప్రశంసించారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం జగన్ ఆధ్వర్యంలో రూపొందిన వైసిపి ఎన్నికల మేనిఫెస్టో పట్ల ప్రజల్లో ఆనందోత్సవాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. సీఎం జగనన్న రూపొందించిన మేనిఫెస్టోలో పేద ప్రజల అభ్యున్నతికి, రాష్ట్రంలో వివిధ అభివద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసారని ఆకుల శ్రీనివాస్ కొనియాడారు.

ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 22 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఆఖరి రోజు స్వామివారికి మహర్షి వేదనం ద్వాదశ ప్రదక్షిణలు పవళింపు సేవ ఒంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణ చార్యులు పరాంకుశం వాస్తు దేవాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సహాయ కమిషనర్ కె.సాంబశివరావు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు, త్రిలోచనాపురం, జూపూడి, కీలేశపురం పరిధిలోని పోలింగ్ స్టేషన్లను ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి శనివారం సందర్శించి సౌకర్యాల తనిఖీ నిర్వహించారు. అనంతరం సిబ్బంది కి తగు సూచనలు చేశారు. పాత జూపూడిలో ఎక్కువ మంది యువ ఓటర్లు మొదటిసారి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. బి.ఎల్.ఒలు, ఓటర్ల ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఓటర్ల స్లిప్‌లను పంచే దానికి సిద్ధంగా ఉన్నారు. పంచాయితీ కార్యదర్శులు 29 తారీఖునే పింఛన్ల పంపిణీకి సిద్ధంగా ఉండాలి అని సూచించారు. ఎంపిడిఓ వెంట సెక్టోరల్ అధికారి మనోజ్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామాల్లో శాంతిభద్రతలు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గౌరవ నందిగామ ఏసిపి డాక్టర్ రవికిరణ్ హెచ్చరించారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామం నందు ఎన్నికల సందర్భంగా ప్రజలు పాటించాల్సినటువంటి విధివిధానాలు చట్టాలపై అవగాహన కల్పించినారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో ప్రజలు కల్పించాలని ప్రశాంత వాతావరణ కలిగి ఉండాలని, అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి ఎస్సై అభిమన్య తదితరులు పాల్గొన్నారు

అధికారులపై సర్పంచుల ఆగ్రహం

ప్రజాశక్తి - నందిగామ : గుక్కెడు మంచినీటి కోసం మండల ప్రజలు అల్లాడుతున్నారని అధికారులపై సర్పంచులు, ఎంపిటీసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇన్చార్జి ఎంపిపి ఆకుల హనుమంతరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నందిగామ మండల గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు గ్రామాలలో త్రాగునీటి సమస్యపై అధికారులను ఏకరవు పెట్టారు, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడవలసిన అధికారులు ముందస్తు ప్రణాళిక, చర్యలు చేపట్టడంలో నిమ్మకు నీరెత్తినట్టుగా వివరించడం వల్ల గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అధికారులను నిలదీశారు. ఎన్నికల కోడ్ ఉండటం వల్ల గ్రామాల్లో పనులు కొంతవరకు నిలిచిపోయాయన్నారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. గ్రామాలలో నెలకొని ఉన్న పలు సమస్యలపై సర్వసభ్య సమావేశంలో అధికారులకు తెలియజేద్దామన్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కొంతమంది అధికారులు ఎన్నికల విధులకు వెళ్లడంతో జరిగిన సర్వసభ్య సమావేశం పట్ల వచ్చిన సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు అసంతృప్తిని కలిగించింది.

ఆర్థికసాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం కొర్లమండ గ్రామానికి చెందిన తడికమళ్ళ వెంకట్ కుమార్తె మనిషాకు అనారోగ్యం కారణం చేత అస్వస్థ గురై విస్సన్నపేట హాస్పటల్లో వైద్యం చేయించుకుంటున్న విషయం తెలుసుకున్న ఎన్నారై గిరి ఆ పాపకు వైద్య ఖర్చు నిమిత్తం రూ.పదివేలు ఆర్థిక సాయం చేశారు.

ఒత్తిళ్లకు దూరంగా ఉండాలి : డాక్టర్ శ్రీకాంత్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మానసిక ఆరోగ్యంపై ఆహారం, నిద్ర, హార్మోన్లు, సమాజం, శరీరం, కుటుంబం, వంశానుగతం, వ్యాయామం తదితర అంశాలు ప్రభావితం చేస్తాయని ఆంధ్రా మెడికల్ కళాశాల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కొల్లి శ్రీకాంత్ అన్నారు. విజయవాడ వన్‌టౌన్‌లోని ఎస్ఆర్ఎస్‌వి బిఇడి కళాశాలలో అడ్వాన్స్‌డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఎపిఎ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో 'శారీరక, మానసిక ఆరోగ్యం- ప్రాధాన్యత' అనే అంశంపై శనివారం సెమినార్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అప్పట్లో పెద్దలు అనేవారనీ, కానీ ప్రస్తుత రోజుల్లో మానసిక ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించాల్సి వస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే ప్రతిఒక్కరిలోనూ ఏదో ఒక విభిన్నమైన శైలి వుంటుందన్నారు. ఏ ఒక్కరి ప్రవర్తన, పనులు ఇంకొకరి మాదిరిగా ఉండబోదన్నారు. ఎవరి ప్రత్యేకత వారిదేననీ, విదేశాల్లో పోలిస్తే మనదేశంలో ఇంకా మానసిక ఆరోగ్యంపై ఇంకా శ్రద్ధ పెరగటం లేదని గణాంకాలను బట్టి తెలుస్తోందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దాదాపు 75 నుంచి 95 శాతం మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేవనీ, అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పరిస్థితి ఏమాత్రం సంతృప్తికరంగా లేదన్నారు. సాధారణంగా జ్వరం, జలుబు, గుండె జబ్బులు, ఇతరత్రా సమస్యలు వస్తే వాటిని గుర్తించి నియంత్రించుచున్నారు. కానీ మెదడు (బ్రెయిన్)లో వచ్చే మానసిక సమస్యలను తెలుసుకోవటం, గుర్తించటం కష్టమని వివరించారు. ఎస్ఆర్ఎస్‌వి బిఇడి కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ జి.గంగాధర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడులకు దూరంగా ఉండేందుకు అందరూ కృషిచేయాలన్నారు. కమ్యూనిటీ సర్వీసెస్ ప్రాజెక్టులో భాగంగా పదోతరగతి ఫెయిలైన వారికి ఏడాదిపాటు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుత ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల ప్రెసిడెంట్ వి.ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ఎంవికె హర గోపాల్, అడ్వాన్స్‌డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఎపిఎ ఇండియా) విజయవాడ నగర అధ్యక్షులు డాక్టర్ బి.రమేష్, కెబిఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, ఎస్ఆర్ఎస్‌వి బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సూర్య కనకదుర్గ సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ కొల్లి శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

ఐఎస్ఎ అధ్యక్షులుగా రోహిత్ శ్రీ సాయి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్, యూని వర్సిటీకి సంబంధించి ఇండియన్ స్టూడెంట్స్ అసోసియేషన్‌కు (ఐఎస్ఎ) జరిగిన ఎన్నికలలో రాష్ట్రానికి చెందిన రోహిత్‌శ్రీ సాయి బాచిన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

విదేశీ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికలలో భారత్‌కు చెందిన అందులోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థి ఎన్నికవ్వడం పట్ల పలువురు అభినందనలు తెలియచేస్తున్నారు. రోహిత్ శ్రీ సాయి బాచిన అద్దంకి నియోజకవర్గంలోని జె.పంగలూరు గ్రామం, వీరి తండ్రి బాచిన హనుమంతరావు కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విధులు నిర్వహిస్తు న్నారు. బాచిన రోహిత్ శ్రీ సాయి 75 శాతం ఓట్ల శాతంతో విజయం సాధించారు. రోహిత్ ఎన్నిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జెఇఇ మెయిన్స్ జగ్గయ్యపేట విద్యార్థుల విజయఢంకా

జగ్గయ్యపేట : జేఈఈ మెయిన్స్‌లో జగ్గయ్యపేట విద్యార్థులు విజయభేరి మోగించారు. విజయవాడ నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన వెన్నపల్లి ప్రవీణ్ ఓపెన్ కేటగిరిలో 13043, మండ సాయి జగదీష్ ఓబీసీ కేటగిరిలో 3,721 ర్యాంకు, కలపాటి సాయి వర్ధిని ఈడబ్ల్యూఎస్ క్యాటగిరిలో 4,917 ర్యాంకు, తుల్జూరి సింధు లాస్య ఎస్సీ కేటగిరిలో 850 ర్యాంకు సాధించారని ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను డీజీఎం రవిశంకర్ శనివారం అభినందించారు.

ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ, జగ్గయ్య పేట, విజయవాడ తూర్పు నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు మదన్ కుమార్ శనివారం నంది గామలో పోలింగ్ బూత్‌లు పరిశీలించారు. నందిగామ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావుతో ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికల ప్రచార ఖర్చులను లెక్కించడానికి అధికారులు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

రెస్టారెంట్‌లో తొలిసారిగా రోబోటిక్స్ వడ్డింపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని టిక్కిల్‌రోడ్డులోని టెంప్టేషన్స్ రెస్టారెంట్ నందు రోబోటిక్స్ వడ్డింపు పేరుతో రోబోటిక్ సేవలను ప్రారంభించినట్లు రెస్టారెంట్ మేనేజర్ రాము తెలిపారు. శనివారం సాయంత్రం రెస్టారెంట్ నందు రోబోట్ ద్వారా హోటల్‌కు వచ్చిన వారికి వారికి కావాల్సిన పసందైన వంట కాలను అందించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ నగరంలో మొట్ట మొదటి సారిగా వినూత్నంగా టెంప్టేషన్స్ నందు రోబోటిక్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. భోజన ప్రియులకు వారికి కావాల్సిన వంటకాలు ఆర్డర్ ఇవ్వగానే కొద్ది నిముషాల్లోనే రోబోట్ వారి డైనింగ్ వద్దకు రుచికరమైన వంటకాలను అందిస్తుందని తెలిపారు. తమ రెస్టారెంట్ నందు రోబోట్‌తో ఫుడ్ సర్వీస్‌తో పాటుగా క్లీనింగ్, ఫీడ్ బ్యాక్‌ను తీసుకుంటుందని తెలిపారు. తమ ఈకొత్త రోబోటిక్స్ సేవలను పరిశీలనలో భాగంగా తొలుత ప్రారంభించామని త్వరలో మరిన్ని సేవలను వినియోగదారులకు అందించనున్నట్లు తెలిపారు.

బాలుడి చికిత్సకు దీవెన ఫౌండేషన్ రూ. 10 వేలు సహాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మెదడులో ఇన్ఫెక్షన్ ఏర్పడి వెన్నుపూసతో ఏర్పడిన ఇబ్బందులతో ఎమర్జెన్సీ వార్డు నందు చికిత్స పొందుతున్న కృష్ణాజిల్లా కలిదిండి మండలంకు చెందిన ఊసల దీక్షిత్ (8) తండ్రి ఊసల భోగేశ్వరరావ్ నాగమణి రైతు కూలీలు. సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ వారి తరపున రూ. 10 వేలు ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు పటమట కానిస్టేబుల్ రమణ, ట్రాఫిక్ కానిస్టేబుల్స్ నాగేంద్ర, బ్రహ్మం శనివారం హాస్పిటల్‌కి వెళ్లి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు, స్కూటర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఏపీఎస్ ఆర్టీసీ పల్లె వెలుగు బస్సును స్కూటీ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో చందర్లపాడు మండల ఏటూరు గ్రామానికి చెందిన ఆరుకట్ల.హరీష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలింపు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. బస్సును క్రాస్ చేస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్లుగా సమాచారం. బస్సు డ్రైవర్‌ను పోలీసుల అదుపులో తీసుకున్నారు.

దోనార్ సెల్ ద్వారా బంగారు పథకానికి విరాళాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైన గల దోనార్ సెల్ నందు విజయవాడకు చెందిన టి. సత్య సాయిబాబా రెడ్డి రూ.1,01,116లు, హనుమంతు రాజేశ్వర రావు, స్వప్న రూ.1,01,116లు, జంటి కళావతి ఆంజనేయులు రూ.1,00,116లు అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం దేవస్థానానికి శనివారం ఆలయ అధికారులకు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ దర్శనం కల్పించి, వేదపండితులచే కల్పించి, ప్రసాదం, శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు.

విజయవాడలో తొలి అంతర్జాతీయ లా ఫర్మ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది, అమెరికాలోని న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా గల కావేటి లా ఫర్మ్ అధినేత, కావేటి శ్రీనివాస్ రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు శాఖలతో విస్తరించిన ఎఫ్‌సి ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంయుక్త భాగస్వామ్యంతో శనివారం, బందరు రోడ్డులో తమ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యాలయాన్ని, ప్రారంభించారు. అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్‌లా నిపుణుడు విక్ గాప్సీ, చెన్నుపాటి శ్రీనివాస్, ఎఫ్‌సి ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధినేత చిల్లకల్ల అభినాష్, ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్ బెల్లంకొండ వినోద్, ఆంధ్ర, తెలంగాణా హైకోర్టు న్యాయవాదులు మల్లెల ఆదిత్య, తూపిలి రవీంద్రబాబు, బి. ప్రసాదరావు, చెన్నుపాటి శుభాకర్, బొమ్మిన కళ్యాణి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఏప్రిల్ 28వ తేదీన గుంటూరులోను, 29 న తిరుపతిలోను కూడా తమ భాగస్వామ్య శాఖలను ప్రారంభిస్తున్నట్లు ఎఫ్ సి ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధినేత చిల్లకల్ల అభినాష్ తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో విదేశాల్లోని భారతీయులందరికీ, విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఉచిత న్యాయ సలహాల్ని అందిస్తామని కావేటి లా ఇండియన్ ఆపరేషన్స్ అధిపతి, అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ లా నిపుణుడు విక్ గాప్సీ తెలిపారు. విదేశాలకు వెళ్లాలనుకునేవారికి, ఆయా దేశాల్లో ప్రవేశించాక, అక్కడ ఎటువంటి న్యాయ సమస్యలు తలెత్తకుండా, ఎలా నడుచుకోవాలో ప్రతినెలా, ఒక రోజు ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తామని హైకోర్టు న్యాయవాదులు మల్లెల ఆదిత్య, తూపిలి రవీంద్రబాబు తెలిపారు.

సకాలంలో ఆరోగ్య పథకాల చెల్లింపులు జరపాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఆరోగ్యశ్రీతోపాటు రాష్ట్రంలో ఇతర ఆరోగ్య పథకాలకు సంబంధించి నిధులు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనితో ప్రయివేటు ఆసుపత్రులు నిర్వహణ తీవ్ర ఇబ్బందికరంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ (ఆశా) ప్రతినిధులు తెలిపారు. నగరంలోని హోటల్ డి.వి.మానర్‌లో శనివారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ వై.రమేష్‌బాబు, డాక్టర్ కె.విజయ్‌కుమార్, సెక్రటరీ డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీకి సంబంధించి నిధులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు ఆసుపత్రులకు చెల్లించేది చాలా తక్కువ అని అయినా ప్రతి నెలా చెల్లింపులు చేయకుండా నెలల తరబడి నిలిపివేస్తున్నారని దీనితో ఆసుపత్రుల నిర్వహణ భారంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యశ్రీకి సంబంధించి ప్రభుత్వం కొన్ని ఆసుపత్రులకు ఆగస్టు, కొన్ని ఆసుపత్రులకు సెప్టెంబరు నెలలో కొంత మొత్తం చెల్లింపులు చేశారని ఆతరువాత నుండి ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. ఆరోగ్యశ్రీ క్రింద నెట్‌వర్క్ ఆసుపత్రులు రాష్ట్రంలో సుమారు 640 ఆసుపత్రులు ఉన్నాయని, ఆశా అసోసియేషన్ ద్వారా 167 మంది వైద్యులు రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆశా అసోసియేషన్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ నాగమల్లేశ్వరరావు, పలువురు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు శీలక్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.